

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రామకిషన్‌రావు, బోధన్ ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ.ఎం.గంగాధర్



బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కుర్నాపల్లికి చెందిన కుల సంఘాల సభ్యులు

# బీఆర్ఎస్‌లోకి జోరుగా చేరికలు

- పార్టీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈఎం గంగాధర్
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే షకీల్

బోధన్, నవంబర్ 14: బీఆర్ఎస్‌లోకి వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల సభ్యులు, యువకుల చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈఎం గంగాధర్ మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. బోధన్ పట్టణంలోని ఎమ్మెల్యే షకీల్ నివాసంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రామకిషన్‌రావు, బోధన్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్ సమక్షంలో ఆయన బీఆర్ఎస్‌లో చేశారు. గంగాధర్‌కు ఎమ్మెల్యే షకీల్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈఎం.గంగాధర్ మాట్లాడుతూ ఒకప్పటి కాంగ్రెస్‌కు, ఇప్పటి కాంగ్రెస్‌కు ఏమాత్రం పోలిక లేదని, ఆ పార్టీలో నైతిక విలువలు లేవని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి తనను రాజకీయంగా ఎదగకుండా చేశారని, ఆయన నిరంకుశంగా వ్యవహరించారని అన్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు తాను ఆకర్షితుడినై బీఆర్ఎస్‌లో చేరానని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, బీఆర్ఎస్ నవీపేట్ మండలం నాయకులు బీడీ దాస్, కె.సాయిబాబాగౌడ్, తెడ్డు పోశెట్టి, మంత్రి గంగాధర్‌గౌడ్, రాజేందర్, లోకం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### బోధన్ 33,37 వార్డుల యువకులు..

బోధన్ పట్టణంలోని 33, 37 వార్డులకు చెందిన యువకులు బీఆర్ఎస్ పట్టణ నాయకుడు రుద్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే షకీల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రుద్ర సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీకి చెందిన సుమారు వంద మంది బీఆర్ఎస్‌లో చేరారని చెప్పారు.

### కుల సంఘాల పెద్దలు..

శక్కర్‌నగర్, నవంబర్ 14: ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామానికి చెందిన పలు కుల సంఘాల పెద్దలు, యువకులు బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక సర్పంచ్ భర్త, సీనియర్ నాయకుడు రవీందర్‌గౌడ్, ఎంపీటీసీ వెంకయ్యగారి రాంరెడ్డి ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఒడ్డెర సంఘం పెద్దలు సాయిలు, పూజారి, చిన్న సాయిలు, గంగారాంతోపాటు ముదిరాజ్ సంఘానికి చెందిన డి.కృష్ణ, అశోక్, సత్యం, బోయి సంఘానికి చెందిన గణపతి, వినోద్, అబ్బయ్య, రజక సంఘానికి చెందిన సాయిలు, గోపాల్, యువకులు సందీప్, సురేశ్ తదితరులు పార్టీలో చేరారు. వీరికి బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆయన నివాసంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఘనంగా బాలల దినోత్సవం



బోధన్‌లోని కర్ణంకుంట అంగన్‌వాడీ కేంద్రంలో..

శక్కర్‌నగర్, నవంబర్ 14: బోధన్ పట్టణంలో మంగళవారం భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో జానకమ్మ, సూపర్‌వైజర్ రాధికా రాథోడ్, పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బాల చంద్రం, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

### రెంజల్‌లో ..

రెంజల్, నవంబర్ 14: మండలంలోని ఆదర్శ కళశాల, ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన తిను బండారాల ప్రదర్శనను ప్రిన్సిపాల్ బలరాం, ఎస్ఎంసీ చైర్మన్ నాగారాజు పరిశీలించారు.



రెంజల్ ఆదర్శ పాఠశాలలో తిను బండారాల ప్రదర్శనను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్, ఏస్ఎంసీ చైర్మన్ నాగరాజు

## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

బోధన్ రూరల్ , నవంబర్ 14: బోధన్ పట్టణ శివారులో బుధవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ బోధన్ మండల అధ్యక్షుడు ధర్మయ్యగారి సంజీవ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సిర్పా సుదర్శన్ కోరారు. మంగళవారం బోధన్ మండలంలోని ఊట్‌పల్లి, రాజీవ్‌నగర్‌తండా, అమ్దాపూర్, బెల్లాల్, సంగం, మినార్‌పల్లి, భవానిపేట్ గ్రామాల్లో పర్యటించి పార్టీ ముఖ్యనాయకులతో మాట్లాడారు. గ్రామాల నుంచి జనాలను తరలించాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గణేశ్‌పటేల్, భవానిపేట్ లక్ష్మణ్, ఎరాజ్‌పల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు పులేందర్, విఠల్‌నాయక్, నారాయణ, మోతిరాంనాయక్ పాల్గొన్నారు.

**ప్రజలను తరలించాలి**

రెంజల్, నవంబర్ 14: బోధన్ పట్టణంలోని నిర్వహించనున్న ప్రజా ఆశీర్వద సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూమారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్ తరపున నిర్వహించే సభకు సీఎం కేసీఆర్ రానున్నట్లు తెలిపారు. సమావేశంలోమండల సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

**సభకు తరలిరావాలి..**

ఎడపల్లి, నవంబర్ 14 : బోధన్ పట్టణంలోని నర్సాపూర్ రోడ్డు వద్ద నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభకు మండల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేరడి శ్రీరామ్ ఒక ప్రకటనలో కోరారు.

## గోదావరి మహా హారతి ఉత్సవాలు ప్రారంభం

రెంజల్, నవంబర్ 14: మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమం వద్ద మంగళవారం ప్రారంభమైన గోదావరి మహా హారతి ఉత్సవ ఏర్పాట్లను జిల్లా గంగా హారతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రచ్చ తిరుపతి పరిశీలించారు. నెల రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమాలకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా జిల్లా అధికార యంత్రంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డిసెంబర్ 12 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన 11 పుష్కర ఘాట్ గ్రామాలైన రెంజల్ మండలం కందకుర్తి, తాడ్‌బిలోలి, తుంగిని, బినోల, ఉమ్మెడ, పోచంపాడ్, ఏర్గట్ల, సావేల్, దొంచంద్, తడ్‌పాకల్, గుమిర్యాల గ్రామాల్లో కార్తిక మాసం సందర్భంగా గోదావరి మహా హారతి నిర్వహిస్తామని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో చేరుకొని విజయవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట చంద్రమోహన్, కందకుర్తి పుష్కర ఘాట్ చైర్మన్ గంగారాజు, గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ దేవోళ్ల గంగాధర్, ఉపసర్పంచ్ యోగేశ్, గంగాసింగ్, ధర్మయ్య, ఉమ్మెడినాగేశ్ ఉన్నారు.

## సంఘ అభివృద్ధికి కృషి చేయాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు,రైతులు

బోధన్ రూరల్, నవంబర్ 14: సాలూరా మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి బస్వంత్‌రావుపటేల్ సహకార జెండాను ఎగురవేశారు. అనంతరం సహకార సంఘం సభ్యులతో కలిసి సహకార సంఘ ప్రతిజ్ఞ చేశారు. సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు వివిధ సహకార రంగ సేవలు, అభివృద్ధి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కన్నె రమేశ్, సంగెపు భూమన్న, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా షకీల్‌ను గెలిపించండి..



పేపర్‌మిల్ వద్ద మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కరీం

రెంజల్, నవంబర్ 14: బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకుడు ఎండీ కరీం ఓటర్లను కోరారు. మంగళవారం రెంజల్ మండలం నీలా, పేపర్‌మిల్ గ్రామాల్లో రథం ద్వారా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ గఫర్, మాజీ సర్పంచ్ మహ్మద్ ఈసా, మండల నాయకుడు ఫారుఖ్‌ఖాన్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం**

ఎడపల్లి, నవంబర్ 14: మహ్మద్ షకీల్‌ను గెలిపించాలని కోరుతూ ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రీ రవిందర్ గౌడ్, ఎంపీటీసీ రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

శక్కర్‌నగర్, నవంబర్ 14: బోధన్ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం రాత్రి వరకు సాధారణ ఎన్నికల పరిశీలకుడు లలిత్ నారాయణ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. నియోజకవర్గంలో మొత్తం 246 పోలింగ్ కేంద్రాలకు గాను, 91 పోలింగ్ కేంద్రాలను అధికారులు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. కాగా, ఆయన ఈ కేంద్రాల్లో మొత్తం 60 వరకు పరిశీలించారు. సంబంధిత అధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జనరల్ ఎలక్షన్ అబ్జర్వర్ లలిత్ నారాయన్‌తో పాటు లైజన్ ఆఫీసర్ విష్ణు వర్ధన్, బోధన్, ఎడపల్లి, రెంజల్, నవీపేట్ ఆర్ఐలు వరుణ్, వినోద్, రవి, వినోద్, మోహన్, ఆయా మండలాల పోలీసులు ఉన్నారు.

### ప్రజలను చైతన్య పర్చాలి..

రెంజల్, నవంబర్ 14: ఈనెల 30న జరగనున్న శాసన సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు లలిత్ నారాయణ్‌సింగ్ బీఎల్‌వోలను ఆదేశించారు. మండలంలోని రెంజల్, బోర్గాం, నీలా, వీరన్నగుట్ట, కందకుర్తి, దూపల్లి , ఇతర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అతి సమస్యాత్మక, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పర్యవేక్షణలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### నవీపేట్ మండలంలో..

నవీపేట, నవంబర్ 14: మండలంలోని నాళేశ్వర్, జన్నేపల్లి, నవీపేట, అభంగపట్నం తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను మంగళవారం బోధన్, బాన్సువాడ నియోజక వర్గాల జనరల్ ఎన్నికల పరిశీలకుడు లలిత్ నారాయణసింగ్ సాధు పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై యాదగిరిగౌడ్, ఆర్ఐ మోహన్ తదితరులు ఉన్నారు.